విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

శుక్రవారం 26 ఏప్రిల్ 2024 8 పేజీలు

ముగిసిన నామినేషన్ల ఘట్టం

నామినేషన్ వేస్తున్న సంతనూతలపాడు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీఎన్ విజయ్‌కుమార్

మార్కాపురంలో నామినేషన్ వేస్తున్న టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కందుల

కొండేపిలో ఇండియా కూటమి అభ్యర్థి సుధాకర్‌రావు, పక్కన సీపీఐ నేత వీరారెడ్డి

కనిగిరిలో..నామినేషన్ వేసేందుకు వెళుతున్న వైసీపీ అభ్యర్థి దద్దాల నారాయణ

- అట్టహాసంగా బీఎన్ విజయ్‌కుమార్ నామినేషన్
- వెల్లువలా తరలివచ్చిన కూటమి శ్రేణులు
- మార్కాపురంలో సత్తా చాటిన కందుల
- ర్యాలీలో పాల్గొన్న మాగుంట రాఘవరెడ్డి
- ఇండియా కూటమి ఎంపీ అభ్యర్థిగా ఈదా నామినేషన్
- కనిగిరిలో సత్తా చాటిన వైసీపీ అభ్యర్థి దద్దాల
- కనిగిరి, కొండేపి, మార్కాపురంలో ఇండియా కూటమి అభ్యర్థుల నామినేషన్లు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : సార్వత్రిక ఎన్నికలు కీలక ఘట్టమైన నామినేషన్ల పర్వం ముగిసింది. చివరిరోజు జిల్లా వ్యాప్తంగా నామినేషన్లు అధిక సంఖ్యలో దాఖలయ్యాయి. టీడీపీ, వైసీపీ, ఇండియా కూటమితో పాటు స్వతంత్ర అభ్యర్థుల సైతం ఎక్కువ సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేశారు. తెలుగుదేశం పార్టీ తరపున సంతనూతలపాడు టీడీపీ అభ్యర్థి బీఎన్ విజయ్‌కుమార్ నామినేషన్ అట్టహాసంగా జరిగింది. నాగులుప్పలపాడు, మద్దిపాడు, సంతనూతలపాడు, చీమకుర్తి మండలాల నుంచి వేలాది మంది కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలివచ్చారు. సంతనూతలపాడు నుంచి చీమకుర్తి వరకు జరిగింది. ఒంగోలులోని బీఎన్ విజయ్‌కుమార్ నివాసం నుంచి విజయ్‌కుమార్, జనసేన, బీజేపీ నేతలతో కలిసి భారీ

నామినేషన్ వేస్తున్న ఇండియా కూటమి ఎంపీ అభ్యర్థి ఈదా సుధాకర్‌రెడ్డి

ర్యాలీగా చీమకుర్తి చేశారు. చీమకుర్తిలో వేలాదిమంది పార్టీ శ్రేణులు అక్కడికి చేరుకోగా చీమకుర్తిలో ర్యాలీ నిర్వహించారు. మార్కాపురం నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి కందుల నారాయణరెడ్డి నామినేషన్ మార్కాపురంలో భారీ ఎత్తున నిర్వహించారు. మార్కాపురంలోని ఆయన నివాసం నుండి దోర్నాల సెంటర్, నాయుడు బజార్, కంభం సెంటర్ మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు నిర్వహించారు. కార్యక్రమానికి ప్రజలు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున తరలివచ్చారు. కనిగిరి వైసీపీ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ నామినేషన్ కోలాహలంగా జరిగింది. నియోజకవర్గంలోని వెలిగండ్ల, హనుమంతునిపాడు, పీసీపల్లి, సీఎస్‌పురం, పామూరు నుండి వేలాదిమంది జనం తరలివచ్చారు. కనిగిరి ప్రధాన కూడళ్లలో నిర్వహించిన ర్యాలీ అందరినీ ఆకట్టుకుంది. ఒంగోలులో ఇండియా కూటమి ఎంపీ అభ్యర్థి ఈదా సుధాకర్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. దీంతో సీపీఐ, సీపీఎం నాయకులు పాల్గొన్నారు. కొండేపిలో ఇండియా కూటమి అభ్యర్థి పసుమర్తి సుధాకర్‌రావు నామినేషన్ దాఖలు చేశారు. సీపీఐ, సీపీఎం నేతలు పాల్గొన్నారు. మార్కాపురం, కనిగిరి నియోజకవర్గాల్లోను కూటమి అభ్యర్థులు పాల్గొన్నారు. మొత్తం మీద నామినేషన్ల ఘట్టం ప్రశాంతంగా ముగిసింది. ఇక నేటి నుంచి నామినేషన్ల పరిశీలన, తిరస్కరణ కార్యక్రమం జరగనుంది. పోటీలో ఉన్న అభ్యర్థులు ఇప్పటికే ప్రచారంలో దూసుకు పోతున్నారు. సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గర పడటంతో అభ్యర్థులు వారి కుటుంబ సభ్యులు పార్టీ శ్రేణులు వివిధ రూపాల్లో ప్రచారం నిర్వహిస్తున్నారు.

29న అభ్యర్థుల గుర్తులు కేటాయింపు

- బాపట్ల పార్లమెంట్ అసెంబ్లీ స్థానాలకు 99 మంది నామినేషన్ దాఖలు
- 29న ఓటర్ల తుది జాబితా
- జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ పి.రంజిత్ బాషా

విశాలాంధ్ర - బాపట్ల : సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున ఈనెల 29న ఓటర్ల తుది జాబితా విడుదల చేస్తామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు.గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో గురువారం స్థానిక కలెక్టర్ ఛాంబర్‌లో ఆయన సమావేశం అయ్యారు.ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులకు ఈనెల 29వ తేదీన చిహ్నాలను కేటాయిస్తామని జిల్లా ఎన్నికల అధికారి చెప్పారు.26వ తేదీన నామినేషన్ పత్రాల పరిశీలన జరగనుందన్నారు.బుధవారం నాటికి పార్లమెంటు,అసెంబ్లీ నియోజవర్గాలకు కలిపి మొత్తంగా 99 మంది అభ్యర్థులు 147నామినేషన్లు దాఖలు చేశారన్నారు. పరిశీలన ముగిసిన తదుపరి నామినేషన్ల ఉప సంహరణ, వెనువెంటనే చిహ్నాల కేటాయింపు ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ ఆమోదం తెలిపిన వెంటనే తుది ఓటర్ల జాబితాను ముద్రిస్తామన్నారు.తుది ఓటర్ల జాబితాను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు,ప్రతి పోలింగ్ కేంద్రానికి అందజేస్తామన్నారు. ఇప్పటికే అధిక స్థాయిలో ఓటరు గుర్తింపు కార్డులను మిగతా 2 లో ...

కోలాహలంగా 'కొండయ్య' నామినేషన్

- జనజాతరను తలపించిన ర్యాలీ
- ప్రత్యేక ఆకర్షణగా సినీనటుడు నిఖిల్
- కూటమి శ్రేణుల్లో వెల్లువిరిసిన ఉత్సాహం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాలలో జన సముద్రం పోటెత్తింది. పసుపుమయ మయ్యింది. భాజపా, జనసేన, తెదేపా పార్టీల నాయకులు, కార్యకర్తలతో అడుగడుగునా జన నీరాజనంలో కొండయ్య నామినేషన్ ర్యాలీ ఉత్సాహంతో సాగింది.ప్రజలు బ్రహ్మరథం పట్టిన ఊరేగింపు మండలంలోని దేవాంగపురి పంచాయితీ హస్తినాపురం గ్రామంలోని వినాయక దేవాలయంలో పూజల అనంతరం ప్రారంభమయ్యింది.సాల్మన్ సెంటర్, ప్రసాద్ సెంటర్, ముంతావారి సెంటర్,గరల్స్ హైస్కూల్ సెంటర్‌ల మీదుగా గడియార స్తంభం కూడలి వద్దకు అక్కడనుండి అంబేద్కర్ విగ్రహం మీదుగా వెళ్లి రిటర్నింగ్ అధికారికి నామ పత్రాలు సమర్పించడముతో ముగిసింది. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ తాను చీరాల నియోజకవర్గ తెదేపా బాధ్యతలు చేపట్టే నాటికి శ్రేణులు భయ భ్రాంతులకు గురి అయ్యి నిరాశ, నిస్పృహలతో ఉన్నారని అటువంటి సమయంలో అండగా నిలిచానన్నారు.చీరాలలో ప్రశాంత వాతావరణం ఏర్పడటానికి తనను ఆదరించాలని

కోరారు.వైకాపా ప్రభుత్వంలో యువతకు ఉద్యోగాలు లేవని జాబు రావాలంటే చంద్రబాబు అధికారంలోకి రావాలన్నారు. రాష్ట్రాభివృద్ధి, చీరాల అభివృద్ధి కోసం ఎమ్మెల్యేగా తనకు, ఎంపీగా తెన్నేటి కృష్ణప్రసాద్‌కు సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు.ఎండను సైతం లెక్క చేయకుండా ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.సినీ హీరో నిఖిల్ సిద్దార్థ్ మాట్లాడుతూ మంచి వ్యక్తి అయిన తన మామయ్య కొండయ్యను గెలిపించాలన్నారు.చేనేత కార్మికుల అభివృద్ధి కోసం చేనేత క్లస్టర్‌ను చీరాలలో ఏర్పాటు చేస్తామన్నారు.

చంద్ర బాబు,లోకేష్ చీరాల వస్త్రాని తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే వంద పరిశ్రమలు వస్తాయన్నారు.తాను,తన కుటుంబ సభ్యులు చీరాలలోనే ఉంటామని ఇచ్చిన అన్ని హామీలు నెరవేరుస్తామనిన్నారు. మీ కుటుంబ సభ్యునిగా ఇంటింటికీ వస్తానని కొండయ్యను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మెల్సీ పంచుమర్తి అనూరాధ,మాజీ మంత్రి పాలేటి రామారావు,యువనాయకులు గౌరీ అమర్‌నాథ్, మహేంద్రనాథ్, తెదేపా, భాజపా, జన సేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జావిద్ అన్వర్ నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర-మార్కాపురం : ఇండియా కూటమి తరపున మార్కాపురం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీకి చెందిన సయ్యద్ జావిద్ అన్వర్ గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. నామినేషన్ కార్యక్రమానికి ముందు జావిద్ అన్వర్ పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు రూబెన్, సీపీఐ జిల్లా నాయకులు ఎస్కె కాశింలతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నామినేషన్ అనంతరం జావిద్ అన్వర్ విలేకరులతో మాట్లాడుతూ ఇండియా కూటమి తరపున పోటీ చేస్తున్న తనను మే 13న జరగబోయే ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పోలవరం ప్రాజెక్టు పూర్తవుతుందని అలాగే రాష్ట్రానికి ప్రత్యేక హోదా కూడా వస్తుందని అన్నారు. గత ఐదు సంవత్సరాల వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో దివాలా తీసిందని, ఫలితంగా రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు వెలస వెళ్లాయని విమర్శించారు. నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేస్తానని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సయ్యద్ జావిద్ అన్వర్ అన్నారు.

ఒంగోలు టీడీపీ ఎంపీ అభ్యర్థి మాగుంటను కలసిన ఆకుపాటి

విశాలాంధ్ర-పామూరు : ఎన్డీయే కూటమి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనువాసరెడ్డిని ఒంగోలులో ఆయన కార్యాలయంలో గురువారం పామూరు పట్టణ రెండోవ ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాగుంట శ్రీనివాసరెడ్డిని శాలువతో సత్కరించి ఫోటో ఫ్రేమ్‌ని వెంకటేష్ అందజేసారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు మాజీ ఏఎంసీ చైర్మన్ అయిన బత్తిన ఘనశ్యామ్, సీనియర్ నాయకులు కోలా ప్రభాకర్ నాయుడు, అఫ్రిద్, బండి రమేష్, కటకం భాను, గిన్నెల హర్ష తదితరులు పాల్గొన్నారు.

దోమలపై అవగాహన

విశాలాంధ-సింగరాయకొండ : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ చైతన్య కృష్ణ ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని దోమలు పుట్టకూడదు బి కుట్టకూడదు అనే నినాదంతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ రేందర్ రెడ్డి మాట్లాడుతూ దోమల వలన మలేరియా డెంగు మరియు ఫైలేరియా వంటి వ్యాధులు వ్యాపిస్తాయని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి లోపల బయట నీరు నిలువ ఉన్న ప్రాంతాలలో మూతలు ఉంచాలని సాయంత్రం ఐదు గంటల నుండి 6:00 లోపు ఇంటి యొక్క కిటికీలను తలుపులను దోమలు రాకుండా మూసి ఉంచాలని నీరు నిలువ ఉన్న బావులు కుంటలలో ఎబెట్‌ను పిచికారి చేయాలని సూచించినారు మలేరియా కు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు చికిత్స ద్వారా నయం చేస్తారని సూచించారు. ఈ కార్యక్రమము నందు డాక్టర్ ఉజ్వల డాక్టర్ వంశీధర్ ఆరోగ్య పర్యవేక్షకులు సయ్యద్ మసూద్ అలీ సాంబశివరావు రాజమ్మ సయ్యద్ అక్బర్ బాషా ఉన్నారు.

29న అభ్యర్థుల గుర్తులు కేటాయింపు

(మొదటిపేజీ తరువాయి)

తపాలా ద్వారా నేరుగా ఓటర్లకు పంపిణీ చేశామన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సి.హెచ్ సత్తిబాబు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీతారామయ్య,బిజెపి నాయకులు కె.వి రామకృష్ణ, బీఎస్పీ నాయకులు కోటేశ్వర్‌రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు డి.రవి,సీపీఎం నాయకులు కోటేశ్వర్‌రావు, ఆమ్ ఆద్మీ నాయకులు ఏ.బాలాజీ రెడ్డి, వైసీపీ నాయకులు ఐ.మాల్యాద్రి, టీడీపీ నాయకులు షేక్ మహమ్మద్ గౌస్ పాల్గొన్నారు.

అట్టహాసంగా బీఎన్ విజయ్‌కుమార్ నామినేషన్

- విజయాన్ని కాంక్షిస్తూ వెల్లువెత్తిన అభిమానం
- స్వచ్ఛందంగా తరలివచ్చిన టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు

విశాలాంధ్ర-చీమకుర్తి : తెలుగుదేశం పార్టీ కూటమి సంతనూతలపాడు అభ్యర్థి బీఎన్ విజయ్‌కుమార్ నామినేషన్ గురువారం అభిమానుల మధ్య అట్టహాసంగా జరిగింది. ఒంగోలు నుంచి చీమకుర్తి వరకు ర్యాలీగా తహశీల్దారు కార్యాలయం వరకు చేరుకున్నారు. ర్యాలీకి నియోజకవర్గంలోని నాగులుప్పలపాడు, మద్దిపాడు, సంతనూతలపాడు, చీమకుర్తి నుంచి వేలాదిమంది అభిమానులు తరలివచ్చారు. అభిమానుల కేరింతల మధ్య ఈ ర్యాలీ ముందుకు సాగింది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రచార వాహనంపై నుంచి కూటమి అభ్యర్థి బీఎన్ విజయ్‌కుమార్ విజయకేతనం చిహ్నం చూపిం చారు. అడుగడుగునా మహిళలు, అభిమానులు ఆయనపై పూలవర్షం కురిపించారు. పలువురు ఆయనకు నుదిటిపై తిలకం దిద్ది హారతులు పట్టి దిష్టి తీశారు. విజయ్‌కుమార్ నామినేషన్ కార్యక్రమానికి ఊరూ వాడా నుండి పెద్ద సంఖ్యలో యువకులు, మహిళలు పార్టీ శ్రేణులు ర్యాలీలో కదం తొక్కారు.

సంతనూతలపాడులో : సంతనూతలపాడు నియోజకవర్గ టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ఎన్‌డిఏ అభ్యర్థి బిఎన్ విజయ్ కుమార్ గురువారం అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు, ఈ నామినేషన్ కార్యక్రమంలో నాగులుప్పల పాడు మద్దిపాడు సంతనూతలపాడు చీమకుర్తి మండలాలలోని వివిధగ్రామాల నుండి టీడీపీ జనసేన బిజెపి పార్టీ కార్యకర్తలు అభిమానులు అత్యధిక వాహనాలలో ఎవరికి వారు స్వచ్ఛందంగా అశేషంగా జనభా తరలివచ్చారు. టిడిపి జిల్లా నాయకులు బొమ్మినేని రామాంజనేయులు ఆధ్వర్యం లో ఎండ్లూరు డొంక నుండి భారీగా ర్యాలీ తో బయలుదేరారు స్థానిక ఆర్టీసి బస్టాండ్ సెంటర్లో టిడిపి మండల పార్టీ ఆధ్వర్యంలో గజమాలతో విజయ్ కుమార్ బాపట్ల పార్లమెంట్ఎంపీ అభ్యర్థి తీనేటి కృష్ణ ప్రసాద్‌లకు ఘనస్వాగతం పలికారు, ముందుగా ఎస్ ఎన్ పాడు మండల నలుమూలల వీధుల వెంట కార్యకర్తలు అభిమానులుభారీ ర్యాలీగా విజయ్ కుమార్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలతో మార్మోగింది, మండుటెండాను సైతం లెక్కచేయకుండా తరలి వెళ్లారు, ఈ కార్యక్రమంలో

బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి తన్నీరు శ్రీనివాసరావు చెరుకూరి శ్రీనివాసరావు రావులపల్లి సురేష్ బాపట్ల పార్లమెంట్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రంప తోటి అంకారావు టిడిపి మండల ప్రధాన కార్యదర్శి తాటి తోటి నరసింహారావు జనసేన పార్టీ అధ్యక్షులు ముద్రగడ పనీంద్ర కుమార్ బిజెపి మండల అధ్యక్షులు దుంపా కోటిరెడ్డి ఎస్సీ సెల్ అధ్యక్షులు కంకణాల గోపి టిడిపి మండల అధ్యక్షులు మద్దినేని హరిబాబు గ్రామ కమిటీ మండల అధ్యక్షులు బొడ్డు శంకర్ పాల్గొన్నారు.

కొండేపిలో ఇండియా కూటమి అభ్యర్థి సుధాకర్‌బాబు నామినేషన్

విశాలాంధ్ర-కొండేపి : కొండపి నియోజకవర్గం ఇండియా కూటమి అభ్యర్థి సిపిఎం, సిపిఐ బలపర్చిన అభ్యర్థి పసుమర్తి సుధాకర్ రావు నామినేషన్ వేయడం జరిగినది. ఈ సందర్భంగా పసుమర్తి సుధాకర్ మాట్లాడుతూ భారతదేశంలో రాజ్యాంగ పరిరక్షణ కై మన మందరమే కలిసికట్టుగా ఈ ఎన్నికల్లో బిజెపి పొత్తుల పార్టీలను తొత్తుల పార్టీలను ఓడించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. అంతేకాకుండా భారతదేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు కార్పోరేటర్లకు అతి దారుణంగా అమ్మి వేయటం, వ్యవసాయ కూలీలు ప్రజల మీద అనేకమైన భారాలు బాధాకరం నిత్యవసర ధరలు రోజురోజుకీ పెరుగుతున్నాయే తప్ప డీజిల్ పెట్రోల్ ధరలు గ్యాస్ ధరలు గ్యాస్ ధరలు బిజెపి ప్రభుత్వం హయాంలో ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. ఈ కార్యక్రమములో కొండేపి నియోజకవర్గ కార్యదర్శి కె వీరారెడ్డి మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అభ్యర్థులను ఓడించి ఇండియా అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు.

సిపిఎం పార్టీ నాయకుడు కేజీ మస్తాన్ మాట్లాడుతూ రైతులు వ్యవసాయ రక్షించుకోవటమే ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొద్దు సతీష్, సిపిఐ మండల కార్యదర్శి లక్ష్మీ, కొమ్ము రమేష్,సిపిఎం నాయకులు అంగలకుర్తి బ్రహ్మయ్య, పారబత్తిని శ్రీనివాసులు, ముప్పరాజు చిన్న బ్రహ్మయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరు మండలాల కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆదరించండి అండగా ఉంటా

వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా

విశాలాంధ్ర-మార్కాపురం : ఆదరించండి - మీకు అండగా ఉంటా.. నిస్వార్థంగా రాజకీయాలు చేస్తా.. మే 13వ తేది జరగబోవు అసెంబ్లీ ఎన్నికల్లో తనను అధిక మెజార్టీతో గెలిపించాలని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు ఓటర్లకు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన గురువారం తర్లుపాడు మండలంలోని పోతలపాడు గ్రామంలో విస్తృతంగా పర్యటించి ఓటర్లను కలుసుకున్నారు. ఈ సందర్భంగా అన్నా మాట్లాడుతూ వెనుకబడ్డ పశ్చిమ ప్రాంతంపై ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారని, అందులో భాగంగానే 500 కోట్ల రూపాయల నిధులతో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పశ్చిమ ప్రకాశం ప్రజల ఆశాజ్యోతి వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులను పూర్తిచేసి జాతికి అంకితం చేయడం చారిత్రాత్మకమైన విజయమని అన్నారు. నాడు-నేడు అమ్మ ఒడి, విద్యాదీవెన తదితర సంస్కరణలను ప్రవేశపెట్టి విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టిన ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని అన్నారు. గత ఐదు సంవత్సరాల వైసీపీ ప్రభుత్వ హయాంలో దేశంలో ఎక్కడా జరగని విధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మన రాష్ట్రంలో జరిగాయని అన్నారు. దీంతో దేశ ప్రజలందరూ ఏపీ వైపు చూస్తున్నారని అన్నారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం వైసీపీ ప్రభుత్వం నిరంతరం తపించి పనిచేస్తుందని అందువల్లనే అన్ని వర్గాల ప్రజలు వైసీపీ ప్రభుత్వానికి తిరిగి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని రాంబాబు అన్నారు. వైసీపీ రాష్ట్ర సెక్రటరీ వెన్నా హనుమారెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు మరింత వేగంగా పేదలకు అందుతాయని అన్నారు. రైతు బంధు, రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వారికి అన్ని రకాలుగా ప్రభుత్వం నుంచి ఆర్థిక సహకారం అందుతుందని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో మండల జడ్పీటీసీ వెన్నా ఇందిరా, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీపీఐ సీనియర్ నేత సయ్యద్ మృతి

విశాలాంధ్ర-కనిగిరి : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సీనియర్ నాయకులు, అఖిలభారత యువజన సంఘంలో సుదీర్ఘంగా సేవలందించిన కామ్రేడ్ సయ్యద్ మహబు గురువారం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. సిపిఐ నాయకులు హనీఫ్ నగర్‌లోని సయ్యద్ మబూ పార్థివ దేహాన్ని సందర్శించి పార్టీ జెండాను కప్పి జోహార్లు అర్పించారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.రవీంద్రబాబు, కనిగిరి నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ యాసిన్ మాట్లాడుతూ కామ్రేడ్ సయ్యద్ మబూ మరణించడం పార్టీకి తీరనిలోటని, పార్టీకి సుదీర్ఘంగా సేవలు అందించిన మాబూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి, ఏఐటీయూసీ నాయకులు గుజ్జుల బాలిరెడ్డి, హనీఫ్ నగర్ శాఖాకార్యదర్శి, ఎస్. డి.షరీఫ్, యువజన సంఘం పుట్టా సుబ్బారావు,మీరవాలి, ఐఎస్ఎఫ్ నాయ కులు పవన్ కల్యాణ్,ఖాసిం వలి,కిరణ్,తాజుద్దీన్, శాఖ సభ్యులు, పాల్గొని జోహార్లు అర్పించారు.

టోల్ ప్లాజాలో పనిచేసే కార్మికులను తొలగించడం మానుకోవాలి

ఉద్యోగ భద్రత కల్పించాలని టోల్ ప్లాజా సిబ్బంది ధర్నా

విశాలాంధ్ర-టంగుటూరు : సింహపురి ఎక్స్‌ప్రెస్ వే లిమిటెడ్ లో పని చేస్తున్న కార్మికులను తొలగించకుండా యధావిధిగా కొనసాగించాలని సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. దీంతో టోల్ ప్లాజా యాజమాన్యం కార్మికులతో ధర్నా శిబిరంలోని చర్చలు జరిపారు. సిఐటియు నాయకులు కార్మికుల సమస్యలను టోల్ ప్లాజా యాజమాన్యం వారికి కార్మికుల సమస్యలను వివరించారు. టోల్ ప్లాజా యాజమాన్యం వారు గతంలో ఉద్యోగస్తులు అందరూ ఒక ఏజెన్సీ కింద పని చేస్తున్నారని కాంట్రాక్టు ముగియటంతో మరొక ఏజెన్సీ వచ్చిందని చెప్పారు. వారు ఉద్యోగస్తుల విషయంలో ఏజెన్సీ వారు ఎలా వ్యవహరిస్తారో తమ పరిధిలో కానీ అంశమని చెప్పడంతో కార్మికులు అసహనం వ్యక్తం చేశారు. సిఐటియు నాయకుల అభ్యర్థన మేరకు ఏజెన్సీ వారికి ఉద్యోగులను తొలగించకుండా కొనసాగించాలని లిఖితపూర్వకంగా లెటర్ రాస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా ప్రతి ఉద్యోగికి పేస్లిప్పు సకాలంలోనే అందిస్తామని హామీ ఇచ్చారు. ఏజెన్సీ వారికి ప్రస్తుతం కొనసాగుతున్న ఉద్యోగస్తులనే కొన సాగించాలని సిఫార్సు చేస్తామని టోల్ ప్లాజా హెచ్ ఆర్ మేనేజర్ గణేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టంగుటూరి రాము, కెవిపిఎస్ నాయకులు మోజెస్, బి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కందుల నామినేషన్‌కు తరలిన టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మార్కాపురం నియోజకవర్గ ఎన్ డి ఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి నామినేషన్ కార్యక్రమానికి గురువారం మండలంలోని టిడిపి జనసేన బీడీ బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో మార్కాపురం తరలి వెళ్లారు పలుకారులు కార్లు ఆటోలు లారీలు స్కూల్ వ్యాన్లతో అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో మండల టిడిపి అధ్యక్షుడు ఏం బాబురావు ఏఎంసీ మాజీ చైర్మన్ చప్పిడి రామలింగయ్య తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కామసాని రామిరెడ్డి తెలుగు యువత నాయకులు పెరికే సుకుదేవ్ వేంపాటి శ్రీకాంత్ రెడ్డి ముక్కాల శ్రీనివాసులు రెడ్డి ముప్పా కాటమరాజు జవ్వాజి భాషపతి నాయుడు అన్ని గ్రామాల నుంచి నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.

అట్టహాసంగా 'కందుల' నామినేషన్

- భారీ సంఖ్యలో హాజరైన టీడీపీ శ్రేణులు
- మద్దతుగా తరలివచ్చిన జనసేన, బీజేపీ కేడర్

విశాలాంధ్ర-మార్కాపురం : భారీ జన సందోహం మధ్య ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి గురువారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఉదయం పది గంటలకు కందుల నివాసం నుంచి అశేష జవాహిని మధ్య బయలుదేరిన ప్రదర్శన ఎస్వీకేపీ కళాశాల రోడ్డు, దోర్నాల బస్టాండ్, నాయుడు బజార్, రథం బజార్, అమ్మవారిశాల మీదుగా కంభం బస్టాండ్ వరకు సాగింది. నామినేషన్ కార్యక్రమం సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి టీడీపీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో ఉదయం 9 గంటలకే పట్టణానికి చేరుకున్నారు. నామినేషన్ అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేసే నాకు మే 13వ తేది జరగబోయే ఎన్నికల్లో ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. అలాగే గత మూడున్నర దశాబ్దాలుగా జిల్లా ప్రజలకు సేవలందిస్తున్న ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డిని కూడా ఆదరించి అభిమానించి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గత ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో రాష్ట్రం అథోగతి పాలైందని, దీంతో ఎక్కడ అభివృద్ధి అక్కడ నిలిచిపోయిందని విమర్శించారు. పశ్చిమ ప్రకాశం ప్రజల ఆకాంక్ష పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులను పూర్తి చేయకుండానే జాతికి అంకితం చేయడం దుర్మార్గమైన చర్య అని ముఖ్యమంత్రి జగన్‌ను విమర్శించారు. గత 50 సంవత్సరాల క్రితం కర్నూలు జిల్లా నుంచి పశ్చిమ ప్రాంతం విభజించి ప్రకాశం జిల్లాలో కలిపినప్పటికీ అభివృద్ధికి నోచుకోలేదని ఇలాంటి ప్రత్యేక పరిస్థితుల్లో మార్కాపురంను జిల్లా కేంద్రం ప్రకటించాలని అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన చేసినప్పటికీ ముఖ్యమంత్రి పెడచెవిన పెట్టారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం ఐదు దశాబ్దాల పాటు వెనక్కు వెళ్లిపోయిందని, దీనికి జగన్మోహన్‌రెడ్డి తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. స్థానిక కంభం సెంటర్‌లో పార్టీ కార్యకర్తలు మాగుంట రాఘవరెడ్డి, కందుల నారాయణరెడ్డి, ఇమ్మడి కాశీనాథ్, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పీవీ కృష్ణారావులకు క్రేన్ సహాయంతో గజమాలను వేశారు. ఈ ప్రదర్శనలో పాల్గొన్న పార్టీ కార్యకర్తలు జై కందుల జై చంద్రబాబు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

జగన్ సీఎం అయితేనే రాష్ట్రానికి మేలు

- ఆదిమూలపు సురేష్
- జరుగుమల్లి మండలంలో సుడిగాలి పర్యటన

విశాలాంధ్ర-జరుగుమల్లి : పేదలకు జీవితాల్లో వెలుగులు ఉండాలన్నా, రాష్ట్రాభివృద్ధి చెందాలన్నా వైయస్ జగన్మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం అయితేనే రాష్ట్రానికి మేలు జరుగుతుందని మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. గురువారం కొండెపి నియోజకవర్గంలోని జరుగుమల్లి మండలంలోని కామేపల్లి, కొత్తపాలెం, పచ్చవ ఎస్సీ కాలనీ, రెడ్డిపాలెం, తదితర ప్రాంతాల్లో ఆదిమూలపు సురేష్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అక్కడి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి సురేష్‌తో కలిసి నడిచారు. ఈ సందర్భంగా జగనన్న ఐదేళ్లలో చేసిన అభివృద్ధి పథకాలతో ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేసి వివరించారు. మళ్లీ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వస్తేనే ఈ పథకాలు అమలు జరుగుతాయని పేర్కొన్నారు. ప్రజలు జగన్‌పట్ల చూపిస్తున్న అభిమానం మరువలేనిదని అన్నారు. మళ్లీ జగన్మోహన్‌రెడ్డిని సీఎం చేసుకోవాలని, కొండెపిలో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఒంటరిగా పోటీచేసే సత్తా లేక బీజేపీ, జనసేన సహాయంతో పొత్తు పెట్టుకొని మరోసారి ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నారని, ఓటుతో బాబుకు బుద్ధి చెప్పాలని అన్నారు. చంద్రబాబు హయాంలో ప్రజలకు గుర్తుండిపోయే ఒక్క పథకమైన ప్రవేశ పెట్టారా అని ప్రశ్నించారు. జగన్మోహన్‌రెడ్డి హయాంలో 1వ తేదీ తెల్లారేసరికి పింఛన్లు ఇంటికి వచ్చి ఇస్తున్నారని, ప్రతి కుటుంబానికి సంవత్సరానికి లక్ష నుంచి లక్షన్నర వరకు ఆర్థిక లబ్ధి చేకూరే విధంగా బటన్ నొక్కి నేరుగా మీకే డబ్బులు బ్యాంకులో వేస్తున్నా రన్నారు. ఈసారి ఎన్నికల్లో తనను గెలిపిస్తే కొండెపి నియోజకవర్గ అభివృద్ధి చేసి చూపిస్తానని పేర్కొన్నారు.

పేదల సంక్షేమానికి జగనన్న కృషి

విశాలాంధ్ర-శింగరాయకొండ : పేదల సంక్షేమ పథకాలు అందించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని మంత్రి కుమార్తె శ్రీష్టి తెలిపారు. మండలంలోని మూలగుంటపాడు పంచాయితీ పరిధిలోని వెంకటేశ్వర కాలనీలో పల్లెపల్లెకు సిద్ధం కార్యక్రమంలో ఆమె పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీతోనే పేదల సంక్షేమం సాధ్యమని తెలిపారు. టీడీపీ పాలనలో పేదలకు ఎంతో అన్యాయం జరిగిందని తెలిపారు. జగన్మోహన్‌రెడ్డి మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. ఈ కూటమి మాటలు మోసపూరితంగా ఉన్నాయని వాటిని నమ్మవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షులు అశోక్ కుమార్‌రెడ్డి, చుక్కా కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

వైసీపీకి భారీ షాక్

విశాలాంధ్ర పొన్నలూరు : మండలంలోని విప్పగుంట, వెంకుపాలెం, రావులకొల్లు గ్రామాలలో వైసీపీకి చెందిన పలువురు గురువారం టిడిపి జనసేన బిజెపి కూటమి అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. సార్వత్రిక ఎన్నికలు ప్రచారంలో భాగంగా రెండవ రోజు ఎన్డీఏ కూటమి అభ్యర్థి స్వామి మండలంలోని పెద వెంకన్నపాలెం, విప్పగుంట, చౌటపాలెం, మాలపాడు, తిమ్మపాలెం, భోగనంపాడు, కే అగ్రహారం పంచాయతీలో గురువారం ప్రచారం నిర్వహించారు. విప్పగుంట, వెంకుపాలెం, రావులకొల్లు గ్రామాలకు చెందిన పలువురు తెలుగుదేశం పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే స్వామి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి స్వామి మాట్లాడుతూ బాబు సూపర్ సిక్స్ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి కోరారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత గౌరవం ఉంటుందని ప్రతి ఒక్కరు కష్టపడి మే 13న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎంపీ అభ్యర్థిగా శ్రీనివాసరెడ్డిని, ఎమ్మెల్యేగా తనని గెలిపించాలని కోరారు.

విప్పగుంట గ్రామంలో

పార్టీలో చేరిన వారిలో గుడిపల్లి కోటయ్య, గుడిపల్లి మాచర్ల, గుడిపల్లి మాలకొండయ్య, దుద్దుల వెంకటయ్య, కొమర రాము, కొమర వెంకటరత్నం, కొమర శ్రీను, పంది రమణయ్య, గుడిపల్లి రవణమ్మ, గుడిపల్లి కొండలరావు, పరుచూరి బ్రహ్మయ్య, కొమర బ్రహ్మయ్య , చొప్పర కోటయ్య,, దార్ల మాధవరావు, చొప్పర మల్లికార్జున, తోపాటు వారు వారి బంధువులు మరో 60 మంది తెలుగుదేశం పార్టీలో చేరారు.

ఘనంగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : సీతారామస్వామి దేవస్థానం నందు శ్రీ సీతారామస్వామి వార్ల కళ్యాణ మహోత్సవం కనుల పండువగా గురువారం స్థానిక రామాలయం వద్ద జరిగినది. పూజారి వీధుల రాంప్రసాద్ శర్మ రామాలయం వద్దవేక్షణలో శ్రీ వైఖానస ఆగమొక్త శాస్త్ర ప్రకారం విశ్వక్సేన పూజతో ప్రారంభించి సీతారామ కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్రం మరియు ఊంజల్ సేవలు జరిపారు. రామాలయం వద్ద భక్తులు సీతారామ వారి కల్యాణాన్ని తిలకించారు. సాయంత్రం పురవీధుల్లో రాములవారి. ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. గంట గురువారెడ్డి, గంటా రమణారెడ్డి, ప్రసన్న కుమార్, భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సీతారాముల కళ్యాణంలో నర్సారెడ్డి పూజలు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని నల్లగండ్ల గ్రామంలో గురువారం శ్రీరామనవమి సందర్భంగా కనిగిరి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి తండ్రి ముక్కు నర్సారెడ్డి పాల్గొని సీతారాముల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి మరహరి నరసయ్య, కుందూరు నారాయణరెడ్డి, రెడ్డెం తిరుపతిరెడ్డి,గాయం రామిరెడ్డి, సుమిత్ర తిరుపతిరెడ్డి,ముక్కు వెంకటేశ్వర్‌రెడ్డి,చీకటి వెంకట సుబ్బయ్య,తాతపూడి బుజ్జి, బలసాని కోటయ్య,మారంరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి,మరియు తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొని. దేవాలయంలో పూజలు నిర్వహించడం జరిగింది.

'అన్నా' నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర-మార్కాపురం : మార్కాపురం నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు మరోసెట్ నామినేషన్ పత్రాలను గురువారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు. అన్నా వెంట రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్అలిబేగ్, రాష్ట్ర ఎంఎస్ ఎంఈ కార్పొరేషన్ డైరెక్టర్ మేడా వెంకట బద్రీనాథ్, ఏఎంసి డైరెక్టర్ డాక్టర్ సయ్యద్ మగ్బుల్‌బాషాలు ఉన్నారు.

టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-టంగుటూరు : పొందూరు గ్రామానికి చెందిన 20 మంది వైసిపికి చెందిన వారు టీ.నాయుడు పైలంలోని తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి నివాసం వద్ద పాలపర్తి ఆమోస్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు, వారికి కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. డోలా బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ పొందూరు క్రిస్టియన్ పాలెంలో దాదాపు కోటి రూపాయలతో సిమెంట్ రోడ్లు పూర్తిస్థాయిలో వేయించామని అన్నారు. నా ఎస్సీలు అని చెప్పుకుంటున్న జగన్ మోహన్ రెడ్డి దళిత జాతికి తీవ్ర అన్యాయం చేశారని గత ఐదు సంవత్సరాలుగా వైఎస్ఆర్ పార్టీ అభివృద్ధి మరిచి దాడులు విధ్వంసానికి పాల్పడ్డారని అన్నారు.

నాన్ లోకల్ నాయకులను నమ్మి మోసపోవద్దు

- 20 ఏళ్లుగా ప్రజా సేవలో బూచేపల్లి కుటుంబం
- దర్శి వైసీపీ అభ్యర్థి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

విశాలాంధ్ర-ముండ్లమూరు : దర్శి నియోజకవర్గానికి నాన్ లోకల్ నాయకులు చుట్టపు చూపుగా వచ్చి వెళు తుంటారని వారి మాటలు నమ్మి మోసపోవద్దని దర్శి వైఎస్ఆర్‌పి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. మండలంలోని జమ్ములమడక, మక్కినేనివారిపాలెం గ్రామాలలో గురువారం మన ఊరికి మన శివన్న ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ,అభిమానులు, కార్యకర్తలు మండుటెండను సైతం లెక్కచేయకుండా ఆయన వెన్నంటే ఉంటూ అడుగులో అడుగులు వేస్తూ ప్రచారంలో పాల్గొన్నారు. అభిమానులు బూచేపల్లి కుటుంబ సభ్యులను గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల కష్ట సుఖాలను తెలుసుకొని వారి అభివృద్ధి సంక్షేమ లక్ష్యంగా నవరత్నాలతో నాంది పలికారన్నారు. మీలో ఒకడిగా మీ సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్తు పథకాలు ప్రవేశపెట్టి రైతులకు అండగా నిలిచారన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత దళారీ వ్యవస్థను రూపుమాపి పేద బడుగు బలహీన వర్గాల మహిళల సంక్షేమ లక్ష్యంగా నేరుగా వారి ఖాతాలలో నగదు జమ చేసి వారి అభివృద్ధి కి బాటలు వేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాపా రమణారెడ్డి, కాపా నరసింహారెడ్డి, ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మానందరెడ్డి, జడ్పిటిసి తాతపూడి మోజేసే రత్నం రాజు, వైసీపీ మండల మాజీ కన్వీనర్ సూది దేవర అంజయ్య, వైస్ ఎంపీపీ వేముల పద్మావతి జానకిరామయ్య, వైస్ ఎంపీపీ బంక రమణమ్మ నాగిరెడ్డి, గ్రామ సర్పంచి నల్లబోతుల వెంకటేశ్వరరావు, సర్పంచ్ల సంఘం జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు చింతా శ్రీనివాస్ రెడ్డి, రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు మేకల వెంకటేశ్వర రెడ్డి, ఆంజనేయ డైరీ ఎండి ఎనుముల శ్రీనివాసరెడ్డి, మారళ్ళ సర్పంచి గోపన బోయిన వెంకటేశ్వరరావు, గోపన బోయిన శ్రీనివాసరావు, నలబోతుల వీరాంజనేయులు, పసుపు గళ్ళు ఉపసర్పంచ్ బిజ్జం జ్యోతి కృష్ణారెడ్డి, గూడాల సుబ్బారెడ్డి, సుంకర రామిరెడ్డి, జక్కుల రమణారెడ్డి, పున్నారెడ్డి, దాకా శ్రీనివాస్ రెడ్డి, గొంది వెంకట అప్పారెడ్డి పాల్గొన్నారు.

జన ప్రవాహం..ఉప్పొంగిన అభిమానం

కనిగిరిలో కోలాహలంగా దద్దాల నామినేషన్

- ప్రజా సంక్షేమమే సీఎం జగన్ ఎజెండా
- కనిగిరి సీటును జగనన్నకు గిఫ్టుగా ఇద్దాం
- జై జగన్.. జై దద్దాల అంటూ నినాదాలు
- కుటుంబ సభ్యులకు, ప్రజలకు కృతజ్ఞతలు
- దద్దాల నారాయణ యాదవ్

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి నియోజకవర్గ వైసిపి అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ నామినేషన్ ప్రక్రియ గురువారం కోలాహలంగా జరిగింది. కనిగిరి లోని వీధులన్నీ ఎటు చూసినా జై జగన్.. జై దద్దాలనే నినాదాలతో మార్మోగిపోయింది. ఉదయం 10:30 గంటలకు ప్రారంభమైన నామినేషన్ ర్యాలీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి సుగుణవతమ్మ సెంటర్ బొడ్డుచావడి ,ఒంగోలు బస్టాండ్ ,పామూరు బస్టాండ్ మీదుగా ఆర్డీవో కార్యాలయ దగ్గరకు చేరుకుంది. తొలుత దద్దల నారాయణ యాదవ్ కుటుంబ సభ్యులు, వైఎస్ఆర్ సీపీ నాయకులు వెంకటేశ్వర స్వామి దేవస్థానం, షిరిడి సాయిబాబా, రాముల వారి దేవస్థానం, విఘ్నేశ్వరస్వామి దేవస్థానం , పాచ్చ హుసేని ఛిస్టివల్ దర్గ, దుర్గం బాప్టిస్ట్ చర్చిలో సర్వమత ప్రార్థనలు చేశారు.నామినేషన్ కార్యక్రమానికి జనం అభిమానం ..ముందు సూర్యుడు కూడా చిన్న పోయాడు .ఎటు చూసినా వైయస్సార్సీపీ జెండాలు రెపరెపలాడాయి. వేల సంఖ్యలో హాజరైన కార్యకర్తలు ఎండను సైతం లెక్కచేయకుండా వైసిపి టోపీలు ధరించి ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మద్దతు పలికారు. ఒంగోలు బస్టాండ్, చర్చి సెంటర్లో కనిగిరి నియోజకవర్గం ప్రజలు, వైసీపీ నాయకులు దద్దల నారాయణ యాదవ్‌కు పూల గజమాలతో ఘనంగా సన్మానించారు. అశేష ప్రజల మధ్య ప్రజలు మహిళలు యువకులు కార్యకర్తలు నాయకులు వైయస్సార్ అభిమానులు భారీగా తరలివచ్చి దద్దాలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దద్దాల నారాయణ యాదవ్ తన నామినేషన్లు ఆర్డిఓ పాలపర్తి జాన్ ఇర్విన్ కు అందజేశారు. దద్దాల మీడియా సమావేశంలో మాట్లాడుతూ సంక్షేమ పాలన చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని తిరిగి పట్టాభిషేకం చేసేందుకు ప్రజలందరూ స్వచ్ఛందంగా ర్యాలీకి వచ్చి మద్దతు పలికినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో కనిగిరి సీటు గెలిచి జగనన్నకు గిఫ్టుగా ఇస్తానని ధీమా వ్యక్తం చేశారు. నామినేషన్ ర్యాలీని విజయవంతం చేసినందుకు వైఎస్ఆర్ కుటుంబ సభ్యులకు ప్రజలకు మహిళలకు రుణపడి ఉంటానని కనిగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తుమాటి మాధవరావు, జిల్లా వైసీపీ అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ,దద్దాల మంజు భార్గవి, మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్, వైస్ చైర్మన్ పులి శాంతి, గోవర్ధన్ రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి జడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి, వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి, మేకల శ్రీనివాసులు, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, ఏపీ వావిలి సత్ర సముదాయ అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు,ఎంపీపీ దంతులూరి ప్రకాశం, ఏఎంసీ చైర్మన్ చింతగుంట్ల సాల్మన్ రాజు, కటికల వెంకటరత్నం, రామన బోషన శ్రీనివాసులు, దేవకి రాజీవ్, హుస్సేన్ రెడ్డి, ఒకే రెడ్డి, బొబ్బిళ్ళ శ్రీనివాసులు, ఆరు మండలాల వైసిపి నాయకులు జెడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచ్లు నాయకులు పాల్గొన్నారు.

అట్టహాసంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గంటా నామినేషన్

◈ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా

◈ తీరప్రాంతం ప్రజలకు తాగునీరు కొరత తీరుస్తా

◈ మీడియాతో ఇండియా కూటమి అభ్యర్థి గంటా అంజిబాబు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఇండియా కూటమి అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరపున గంటా అంజిబాబు నామినేషన్ దాఖలు చేశారు.కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,పార్టీ కార్యకర్తలు,అభిమానులతో కలిసి గురువారం బాపట్ల తహసీల్దార్ కార్యాలయంలో గంటా నామినేషన్ దాఖలు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని కాంగ్రెస్ పార్టీ గుర్తు హస్తంపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప ఇప్పటికీ వరకు రాష్ట్రాన్ని పాలించిన టీడీపీ వైఎస్ఆర్సీపీ పార్టీలు చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. పార్లమెంట్ అభ్యర్థి జేడీ శీలం కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి అన్నారు.కాంగ్రెస్ పార్టీ హయాంలో ఆయన కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో జిల్లా వ్యాప్తంగా వాటర్ ప్లాంట్ల నిర్మాణం,పరివర్తన భవనాలు,కళ్యాణ మండపాలు నిర్మించి జిల్లా అభివృద్ధికి వేల కోట్ల రూపాయలు కేంద్రం నుండి తీసుకువచ్చి జిల్లాను అభివృద్ధి చేశారన్నారు.కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ముందు చూపుతో పనిచేస్తూ నాయకులను,కార్యకర్తలకు అండగా ఉంటూ,సమర్థవంతంగా కలుపుకొని ముందుకు వెళ్తున్నారన్నారు.తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో రాష్ట్రానికి చేసిన అభివృద్ధి శూన్యం అలానే ఇప్పుడున్న అధికారంలో ఉన్న వైసీపీ పార్టీ అభివృద్ధి ఏమీ లేదని రెండు కూడా బీజేపీకి తొత్తులుగా మారి ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో మేము ప్రత్యేక హోదా తీసుకువచ్చి పరిశ్రమల స్థాపనకు యువత ఉద్యోగ అవకాశాలకు కృషి చేస్తామన్నారు.ప్రత్యేక హోదా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందన్నారు. రాబోయే ఎన్నికలలో కేంద్రంలోగాని రాష్ట్రంలోగాని ఉన్న నాయకులందరూ కలిసి కాంగ్రెస్ పార్టీని పునర్నిర్మాణానికి సిద్ధంగా ఉండాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో జేడీ శీలం బాపట్ల పార్లమెంటు పరిధిలోకి ఎన్నో వేల మంది యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారు న్నారు. రాష్ట్రంలో ప్రజల అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యమవుతుందని తెలిపారు.ప్రతి ఒక్కరు కూడా కాంగ్రెస్ పార్టీ పునర్నిర్మాణానికి కృషి చేయాలని తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధి పథంలో రాణించాలంటే కాంగ్రెస్ పార్టీతోనే మాత్రమే సాధ్యమ వుతుందన్నారు. నియోజకవర్గంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,తమ సొంత కుటుంబంలోకి తిరిగి రావాలని కాంగ్రెస్ పార్టీ పు:నర్నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఎంపీ అభ్యర్థిగా కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలంకు, ఎమ్మెల్యే అభ్యర్థిగా నాకు హస్తం గుర్తు పై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు డి.రాజా, సీనియర్ నాయకులు చింత బాబురావు ఎస్వీఆర్ కుమార్, పల్లపట్ల శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

టీడీపీలోకి చేరికలు

విశాలాంధ్ర - బాపట్ల : పట్టణంలోని 18వ వార్డు మాజీ కౌన్సిలర్ చేజర్ల కోటేశ్వరమ్మ కుమారుడు చేజర్ల సతీష్ టీడీపీలో చేరారు. వారితో పాటు చేజర్ల వెంకయ్య, మున్నం నాగేశ్వరరెడ్డి, టీడీపీతోనే అభివృద్ధి సాధ్యమని టీడీపీలో చేరామన్నారు.పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వేగేశన నరేంద్ర వర్మ రాజు పార్టీ కండువాను వేసి టీడీపీలోకి స్వాగతించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కళ్లం హరనాథ రెడ్డి, సలగల రాజశేఖర్ బాబు,తాతా జయ ప్రకాశ్ నారాయణ,గొల్లపల్లి శ్రీనివాసరావు, చేజర్ల శ్రీని వాసరావు, ముళ్ళం పాటి శేషు తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని 12వార్డు వెంగళవిహార్ గ్రామస్తులు మాజీ కౌన్సిలర్ చింతా కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో 12 మంది యువకులు టీడీపీలో చేరారు. పట్టణ టీడీపీ కార్యాలయంలో బాపట్ల నియోజకవర్గ టీడీపీ మిత్రపక్ష కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి నరేంద్ర వర్మరాజు చేతుల మీదుగా పార్టీలో జాయిన్ అయినవారు నరేంద్ర వర్మ రాజు గెలుపు నూటికి నూరుశాతం శక్తివంచన లేకుండా పనిచేస్తామన్నారు.పార్టీలో చేరిన వార్డిలో చింతా కిషోర్ కుమార్, పి.బోయేసు, జోగి ఎలమంద,చింతా ప్రేమ్ కుమార్,కాగిత వినోద్,బడుగు రాజేష్,ఎం.సుధాకర్, ఎం.జూలియట్,ఎన్.కోటేశ్వర్రావు, నక్కా ఎల్లయ్య,నక్కా కుటుంబరావు,దూపాటి వెంకటలు చేరారు.

చివరి రోజు 17 నామినేషన్లు దాఖలు

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గానికి చివరి రోజు 17 నామినేషన్‌లు దాఖలు అయ్యాయి.వివిధ రాజకీయ పార్టీల పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషాకు గురువారం సమర్పించారు. నామి నేషన్ ముగింపు రోజున ఎన్నికల సాధారణ పరిశీల కులు పరిమళ సింగ్ కలెక్టరేట్ కు చేరుకుని నామినేషన్ ప్రక్రియను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సత్తిబాబు, ఏ ఆర్ఓలు పాల్గొన్నారు.

అభివృద్ధి,సంక్షేమం జగన్‌తోనే సాధ్యం

- ప్రముఖ సినీ రచయిత కోన వెంకట్

విశాలాంధ్ర - కర్లపాలెం : రాష్ట్రంలో ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందాలంటే కచ్చితంగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి,బాపట్ల ఎమ్మెల్యేగా కోన రఘుపతి గెలవాలని ప్రముఖ సినీ రచయిత కోన వెంకట్ తెలియజేశారు. మండలంలోని బుద్దాం గ్రా మంలో గురువారం ఆయన వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కోన రఘుపతి,ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్ తరపున ఇంటింటికి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ఓటర్లతో మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందటం ద్వారా పేదలు ఆర్థికంగా నిలదుక్కున్నారన్నారు. అంతే కాకుండా ఈ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే పేదవాడు మరింతగా ఆర్థికంగా అభివృద్ధి సాధించాలంటే కచ్చితంగా కోన రఘుపతిఎమ్మెల్యేగా జగన్మో హన్ రెడ్డి ముఖ్యమంత్రిగా చేయటానికి ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలన్నారు. బాపట్ల నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన మాజీ డిప్యూటీ స్పీకర్ శాసనసభ్యులు కోన రఘుపతిని బాపట్ల ఎంపీగా నందిగం సురేష్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు.ఆయన వెంట మండల కన్వీనర్ ఏడుకొండలు,ఎంపీపీ వనజ, ఉపాధ్యక్షుడు కాగిత బుల్లియ్య, సర్పంచ్‌లు అంకమ్మ,భాను ప్రసాద్ ఎంపీటీసీలు ఆసిఫ్ గొర్ల కమల నాయకులు,హరిబాబు రాజు,గొర్ల సుబ్బారావు కంకిపాటి నాగరాజు బుల్లెట్ నాగ రాజు మనోహర్, నాగరాజు రెడ్డి, అంకిరెడ్డి రవి కుమార్,కాగిత ఆనంద్,ఆషేరు పాల్గొన్నారు.

దోమకాటుపై అప్రమత్తంగా ఉండాలి

- ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుభాషిణి

విశాలాంధ్ర - చీరాల : దోమకాటు వలన మలేరియా, డెంగ్యూ, బోదకాలు,చికెన్ గున్యా, మెదడు వాపు,జబ్బులు వస్తాయని వాటినుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుభాషిణి అన్నారు.గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా చీరాల పట్టణ పరిధిలోని పట్టణ వైద్య ఆరోగ్య సిబ్బంది ఆషా కార్యకర్తలు,పిపిపి యూనిట్ డాక్టర్లు,ఏరియా ఆసుపత్రి వైద్యులు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ యాకోబు మాట్లాడుతూ ఈ సంవత్సరం థీమ్ మరింత సమానమైన ప్రపంచం కోసం మలేరియా నిర్మూలనకు పోరాటాన్ని వేగవంతం చేయడం అనే నినాదంతో ముందుకు వెళ్లాలని, ప్రతి ఒక్కరు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచు కోవాలని ఫ్రైడే డ్రై డే పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో మలేరియా పట్టణ అధికారి చింతా శేషుబాబు,సూపర్ వైజర్స్ వసంతవల్లి,బీబిమ్మ,అనిల్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి పునరంకితమవుతా : ఆమంచి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల నియోజక వర్గ అభివృద్ధికి పున రంకితం అవుతానని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. స్థానిక ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ గ్రౌండ్‌లో వాకర్స్ అసోసియేషన్ సభ్యులను కలిశారు. తాను శాసన సభ్యునిగా ఉన్న పది సంవత్సరాలలో చీరాల నియోజకవర్గంలో చేసిన అభి వృద్ధి గురించి వివ రించారు.మరలా తనకు ఓటు వేసి విజయం చేకూ ర్చాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ,చారుగుళ్ళ గురు ప్రసాద్,అమరా వీరాంజనేయులు,దేగల తిరుపతిరావు,సురేష్, నారా యణమూర్తి,గుర్రం బదరీనాథ్,చింతా రమేష్,షేక్ దరియా సాహెబ్,వాకింగ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండలంలోని రామకృష్ణా పురంలో ఉన్న భావనా ఋషి దేవాలయం వద్ద యువకులతో సమావేశం అయ్యారు.హస్తం గుర్తుకు ఓటు వేయాలని ఆమంచి కోరారు.

మలేరియాపై అప్రమత్తత అవసరం

విశాలాంధ్ర - నిజాంపట్నం : మలేరియా పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కూచినపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ నాగార్జున,డాక్టర్ ప్రణవి,సూపర్‌వైజర్ మురళి తెలిపారు.ప్రపంచ మలే రియా దినోత్సవం సందర్భంగా గురువారం మండలంలోని కూచినపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందితో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మలేరియా రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఇంటి ఆవరణలో మురుగునీటి కుంటలు లేకుండా చూడాలని,వాటి ద్వారా దోమలు పెరిగి మలేరియా వ్యాప్తికి కారణం అవుతాయని తెలిపారు.దోమతెరలు వాడటం వలన మలేరియా నుండి రక్షణ పొందవచ్చని సూచించారు.ఆడ అనాఫిలిస్ దోమ కుట్టడం ద్వారా మలేరియా వ్యాపిస్తుందని,మలేరియా వచ్చే సమయంలో ముందుగానే గ్రహించి విముక్తి పొందేందుకు తగు జాగ్రత్తలు తీసుకుంటే ఎలాంటి ప్రాణ హాని ఉండదన్నారు. చలిజ్వరం, తలనొప్పి, వాంతులు, కడుపు నొప్పి, ఒళ్లు నొప్పుల వంటివి లక్షణాలు ఉంటే మలే రియాగా గుర్తించవచ్చని ఇలాంటి లక్షణాలు ఎవరికైనా ఉంటే వెంటనే ఆసు పత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పలు కుటుంబాలను హనిమిరెడ్డి పరామర్శ

విశాలాంధ్ర - బల్లికురవ : మండల పరిధిలోని కొమ్మినేనివారిపాలెం గ్రామానికి చెందిన పలు కుటుంబాలను గురువారం అద్దంకి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పానెం చిన్న హనిమిరెడ్డి పరామర్శించారు. బొబ్బల వేణు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా వేణు నివాసానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు.అదే గ్రామానికి చెందిన ఎండ్ల బుల్లియ్య మృతి చెందగా బుల్లయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు.అదే గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్ మృతిచెందగా హుస్సేన్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈయన వెంట కొమ్మినేనివారిపాలెం సొసైటీ అధ్యక్షులు దర్శి రామకృష్ణయ్య,జడ్పీటీసీ సభ్యులు చింతల అంజలి శ్రీనివాస్,ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి ఉన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో సత్తా చాటిన 'శ్రీ సరస్వతి'

విశాలాంధ్ర-ఒంగోలు: జేఈఈ మెయిన్స్‌లో శ్రీ సరస్వతీ విద్యా సంస్థల విద్యార్థులు జాతీయస్థాయిలో అత్యధిక శాతం సాధించి తమ సత్తా చాటారు. కే గోపీచంద్ 99.33 పర్సంటైల్,కె సాకేత్ సాయిరాం 99.27, ఆర్ చంద్ర విహారిక 98.91, కే సాయి కిరణ్ 97.46, ఎస్ ఇంద్రసేనారెడ్డి 96.33, పి మధు చంద్రిక 95.38 పర్సంటైల్ సాధించారు. అలాగే జి వెంకట పవన్ కుమార్ ఆల్ ఇండియా 335 వ ర్యాంకు, పి వైష్ణవి ఆల్ ఇండియా 1670ర్యాంకు, బి శివ నాగరాజు ఆల్ ఇండియా 1714 ర్యాంకు, కే సాకేత్ సాయిరాం ఆల్ ఇండియా 1736 ర్యాంకు, ఆల్ చంద్రవిహారిక ఆల్ ఇండియా 2641 ర్యాంకు సాధించారు. 90 పర్సంటైల్ పైన 18 మంది విద్యార్థులు, 80 పర్సెంటైల్ పైన 54 మంది విద్యార్థులు, 70 పర్సెంటైల్ పైన 141 మంది విద్యార్థులు సాధించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ ఏపీ రమణారెడ్డి మాట్లాడుతూ ఆల్ ఇండియా స్థాయిలో శ్రీ సరస్వతి విద్యాసంస్థలకు గుర్తింపు తీసుకురావడానికి సహకరించిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ ఏవి రమణారెడ్డి, డైరెక్టర్లు ఏ గణేష్ రెడ్డి, ఏ గంగా శంకర్ రెడ్డి, సీఈవో ఎన్ వి సురేష్, డీన్స్, ప్రిన్సిపల్స్, అధ్యాపకులు అభినందించారు.

జేఈఈ మెయిన్స్‌లో శ్రీ ప్రతిభ విద్యార్థులు

విశాలాంధ్ర-ఒంగోలు: జేఈఈ మెయిన్స్ 2024 ఫలితాల్లో శ్రీ ప్రతిభ విద్యాసంస్థల విద్యార్థులు రాణించారు. వెన్న జై చంద్రారెడ్డి 535వ ర్యాంక్, కండ్లకుంట పూజిత 1423 వ ర్యాంకు సాధించారు. అలాగే 6640, 8735, 1066 9, 11253, 15454, 17044 ర్యాంకులను విద్యార్థులు సాధించారు. అన్ని సబ్జెక్టుల్లో నంది కంటి వెంకట తరుణ్ కృష్ణ 97.9 8, పొట్లూరి గోపి వర్ధన్ 97.35, రవి మహేష్ చౌదరి 95.73, ఘట్టమనేని మోహిత్ సాయి 95.5, తోట అవినాష్ నాయుడు 92.84, గుండా రెడ్డి ప్రియాంక 93.23, వడ్లమూడి నందిని చౌదరి 91.47, పిచ్చల శ్రీనివాసులు రెడ్డి 90.8 3,అనేకల శ్వేత 90.55 అత్యధిక పర్సంటైల్ సాధించారని శ్రీ ప్రతిభ విద్యాసంస్థల చైర్మన్ నల్లూరు వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన కార్యక్రమంలో అత్యధిక రేకులు సాధించిన విద్యార్థు లను విద్యాసంస్థల చైర్మన్ నెల్లూరు వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ నల్లూరి సీతారా మాంజనేయులు, సీఈవో నల్లూరి జయప్రకాష్ నారాయణ విద్యార్థులను అభినందించారు.

ఎయిడెడ్ ఉపాధ్యాయులకు

పీఎఫ్ నెంబర్లు కేటాయించాలి

-ఏపీటీజీ డిమాండ్

విశాలాంధ్ర-ఒంగోలు: సిఎఫ్ఎంఎస్ ద్వారా జీతాలు డ్రా చేసే ఎయిడెడ్ ఉపాధ్యా యులకు ప్రాన్, పీఎఫ్ నెంబర్లు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె వెంకట్రావు, సిహెచ్ ప్రభా కర్‌రెడ్డి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో నెంబర్ 155 ప్రకారం తేదీ 3 జూలై 2018న ప్రభుత్వం మండల విద్యాశాఖ అధికారులకు ఎయిడెడ్ ఉపాధ్యా యుల జీతాల బిల్లులు చేసే పవర్ ఇచ్చినారు కనుక అప్పటినుంచి మండల విద్యాశాఖ అధికారులు ఎయిడెడ్ పాఠశాలలకు డ్రాయింగ్ అధికారులుగా వ్యవహరిస్తున్నారన్నారు. మే నెల జీతం అకౌంట్లో జమ అవ్వాలంటే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్క ఉద్యోగికి ప్రాన్ నెంబర్ గాని 2004 సంవత్సరం ముందు సర్వీసులో చేరిన ఉపాధ్యాయులకు తప్పనిసరిగా పిఎఫ్ నెంబర్ ఉండాలని ప్రభుత్వ అధికారులు శాలరీ బిల్లు నందు ఈ కాలము నమోదు చేసినారు కనుక మే నెల జీతం కోసం తప్పనిసరిగా ప్రభుత్వ ఉపాధ్యాయులతో సమానంగా ఎయిడెడ్ ఉపాధ్యాయులు కూడా పీఎఫ్ అకౌంట్ ఓపెన్ చేయుటకు రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ పర్మిషన్ ఇవ్వాలని అదేవిధంగా ఉపాధ్యాయులకు రావా లసిన అన్ని రకాల అరియర్ బకాయిలు పీఎఫ్ అకౌంట్ నందు ప్రభుత్వ ఉపాధ్యాయులకు జమవుతాయన్నారు.కనుక మున్సిపల్ ఉపాధ్యాయులు, ఎయిడెడ్ ఉపాధ్యాయ సిబ్బందికి పిఎఫ్ అకౌంట్ లేనందున వెంటనే ఓపెన్ చేయుటకు పర్మిషన్ ఇవ్వాలని కోరారు.

జన జాతరగా 'ఈదా' నామినేషన్

- మద్దతుగా నిలిచిన, సీపీఐ, సీపీఎం శ్రేణులు
- నేను లోకల్, ఆశీర్వదించండి
- ఇండియా కూటమితోనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా
- యువతకు ఉద్యోగాలు
- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఈదా వెల్లడి

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు పార్లమెంట్ ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఈదా సుధాకర్ రెడ్డి నామినేషన్ అట్టహాసంగా జరిగింది. లాయర్ పేట సాయిబాబా గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఈద భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. ఈదా వెంట సీపీఐ, సీపీఎం శ్రేణులుమద్దతుగా నిలిచా రు.ఈ సందర్భంగా మీడియా పాయింట్ వద్ద ఈదా మాట్లాడుతూ సీపీఐ, సీపీఎం బలపరిచిన ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తాను ఒంగోలు పార్లమెంటుకు ఎన్నికల బరిలో పోటీ చేస్తున్నామన్నారు. తాను ఒంగోలు ప్రభుత్వ హాస్పిటల్ లోనే జన్మించానని, తన చదువు అంతా ఒంగోలులోనే గడిచిందని, తాను ఇండియా ఆర్మీలో పని చేశానని, ఒంగోలులో లాయర్ కాక కూడా ప్రాక్టీస్ చేశానని తెలిపారు. గత ఎనిమిది సంవత్సరాలుగా ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పనిచేస్తున్న తనకు ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం లోని అన్ని గ్రామాలు తో సత్సంబంధాలు ఉన్నాయన్నారు. వైసిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి స్థానికుడు కాదన్నారు. ఒంగోలు పార్లమెంట్ పరిధిలో ఏ నియోజకవర్గం ఎక్కడెక్కడ ఉందో, ఏ గ్రామం ఎక్కడెక్కడ ఉన్నాయో కూడా తెలియదు అన్నారు. జిల్లా సమస్యలపై అవగాహన లేదన్నారు. అవినీతి పరుడిగా, భూ కబ్జాల నేతగా ఎంతో పేరు గడించా రన్నారు. చివరకు ఆయన పని చేసే నియోజకవర్గం లో స్మశానాలను కూడా వదల లేదన్నారు. ఎర్ర చందనం స్మగ్లర్ గా ఈపాటికి అతనిపై ఎన్నో కేసులు ఉన్నాయన్నారు. అలాగే దాదాపు 25 సంవత్సరాలు ప్రకాశం జిల్లాలో ఎంపీగా పని చేసిన మాగుంట శ్రీనివాసరెడ్డి కి జిల్లా అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి లేదన్నారు. కేవలం తన వ్యాపారాలు చూసుకోవడం, సొంత పనులు చూసుకోవడంతోనే పరిమితమయ్యారు అన్నారు. జిల్లాకు ఒక ఫ్యాక్టరీ గాని, ఒక పరిశ్రమ గాని తెచ్చిన దాఖలాలు లేవన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించిన దాఖలాలు లేవన్నారు. ఇటువంటి వారు మన జిల్లాకు అవసరమా అని ప్రశ్నించారు. కేవలం రెడ్డి ఆధిపత్యం పోతుందనే భయంతోనే మార్కాపురం జిల్లా కాకుండా అడ్డుకున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏడాదికి మహిళలకు లక్ష రూపాయలు వరకు వారి ఎకౌంట్లో జమ చేయడం జరుగుతుందన్నారు.రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తుందన్నారు. యువతకు ఉద్యోగాలు దొరుకు తాయి అన్నారు. రైతులకు రుణమాఫీ చేస్తారన్నారు. సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐసిసి కార్యదర్శి సిరివెళ్ల ప్రసాద్, ఆలిండియా కిసాన్ మోర్చ జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు, సీపీఐ నాయకులు పివిఆర్ చౌదరి, ఉప్పుటూరి ప్రకాశరావు, ఎస్‌డి సర్దార్, కరదవి సుబ్బారావు, బూదూరి హరికృష్ణ, వి హనుమారెడ్డి, గద్దల రవి,సిఐసెం నాయకులు జివి కొండారెడ్డి, చీకటి శ్రీనివాసరావు, కంకణాల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనను తరిమి కొట్టాలి

- ఎన్డీఏ కూటమి అభ్యర్థి స్వామి

విశాలాంధ్ర-పొన్నలూరు : రాష్ట్రంలో అరాచక, విధ్వంసక, మోసపు పాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని తరిమి కొట్టాలని టిడిపి బిజెపి జనసేన కూటమి అభ్యర్థి డాక్టర్ డోల శ్రీ బాల నిరంజన్ స్వామి పిలుపునిచ్చారు. 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా రెండవ రోజు స్వామి మండలంలోని పెద వెంకన్నపాలెం, విప్పగుంట, చౌటపాలెం, మాలపాడు, తిమ్మపాలెం, భోగారంపాడు, అగ్రహారం, వెంకుపాలెం పంచాయతీలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి అభ్యర్థి స్వామి మాట్లాడుతూ నాడు అధికారమే లక్ష్యంగా జగన్మోహన్ రెడ్డి అబద్ధపు హామీలు ఇచ్చి ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్ర ప్రజలను మోసం చేశారని ఎమ్మెల్యే స్వామి విమర్శించారు. నిరుద్యోగ యువతకు రెండున్నర లక్ష ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని మోసం చేశారని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డ 60 రోజుల్లోనే చంద్రబాబు నాయుడు మెగాడీఎస్సీతో యువతకు ప్రభుత్వ ఉద్యోగాలలో అవకాశం కల్పిస్తారని తెలిపారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గ ప్రజలు ఆదిమూలపు సురేష్ కనబడుటలేదు అంటూ పోస్టర్లు అంటిస్తున్నారంటే ఈ మంత్రి గారి పనితనం ఎలా ఉందో అర్థం చేసుకోవాలని ప్రజలను కోరారు.

తిమ్మపాలెం పంచాయతీలో : మండలంలోని తిమ్మపాలెం పంచాయతీలో ఎస్సీ కాలనీకి చెందిన పలువురు వైసిపి నుండి ఎమ్మెల్యే స్వామి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో బడుగు మాల్యాద్రి, మహేంద్ర, నరసింహ, చిన్న మాధవ, కొండలరావు, నూకతోటి రామయ్య, మురళి, మాల కొండయ్య, చిన్న మాల కొండయ్య, రామకృష్ణ, మారుతి, శ్రీరాములు, నిఖిల్, నికిత, రవి కిరణ్, బ్రహ్మయ్య, దుర్గ పుల్లయ్య, మాల్యాద్రి, కోటయ్య, బోద బ్రహ్మయ్య, బెజవాడ శ్రీను, తాళ్లూరి సుధాకర్, తోపాటు వారికి చెందిన 50 కుటుంబాల వారు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి స్వామి సమక్షంలో తెలుగుదేశం పార్టీ కండవాలు కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అనమోలు సాంబశివరావు, మాజీ అధ్యక్షులు కొండ్రగుంట శ్రీనివాసరావు, మండవ ప్రసాద్, సీనియర్ నాయకులు కర్ణ కోటిరెడ్డి, పిల్లి వెంకటనారాయణ రెడ్డి, గుమ్మల వెంకట్రావు, పల్లపోతు రమేష్, తోపాటు జనసేన నాయకులు కనపర్తి మనోజ్ కుమార్, బిజెపి నియోజకవర్గ అధ్యక్షులు బాలకోటయ్య, ఒంగోలు పార్లమెంట్ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కోటేశ్వరమ్మ, బీసీ సెల్ అధ్యక్షులు కుర్ర మల్యాద్రి, రైతు అధ్యక్షులు కుంకు సురేష్, మహిళా అధ్యక్షురాలు తన్నీరు మౌనిక, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖాదర్ బాషా, ఎస్సీ సెల్ అధ్యక్షులు అరోన్, యువత అధ్యక్షులు బోయపాటి రమణారెడ్డి, స్థానిక నాయకులు తూమాటి చిన్నప నాయుడు, కోయ రాంబాబు, ఉన్నం కొండలరావు, మన్నెం వెంకటేశ్వర్లు, ఘట్టమనేని సుబ్బారావు, ఉన్న శ్రీను, పాతూరి కోటయ్య, గంగిరెడ్డి బ్రహ్మారెడ్డి, కుర్ర మాల్యాద్రి, వరికూటి ఆదిరెడ్డి, మోరబోయిన మల్యాద్రి, రామనబోయిన తిరుపాలు, గట్టిపోయిన మల్లికార్జున, ముచ్చు ఆదయ్య, ముచ్చు మాల్యాద్రి, మాల కొండయ్య, ముళ్ళమూరి శ్రీను, ఎంపిటిసి సభ్యులు వంగపాటి రామాంజనేయులు, పొన్నగంటి రమణయ్య, పొన్నగంటి సుబ్బారావు, డబ్బు కొట్టు వెంకటేశ్వర్లు, ఉక్కలం అంకన్న, పసల రమణయ్య, ఉక్కళం సుందర్ రావు తోపాటు పలు గ్రామాల టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

టెక్నికల్ నైపుణ్యంతో విద్యార్థులు జ్ఞానం పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : ముండ్లమూరు ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు వృత్తి విద్య కోర్సుల్లో భాగంగా ఇంటర్న్‌షిప్‌లో భాగంగా టెక్నికల్ నైపుణ్యాలలో విద్యార్థులు అనుభవ పూర్వక జ్ఞానం పెంపొందించుకోవాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ కె పూర్ణచంద్రరావు అన్నారు. మండలంలోని పసుపు గళ్ళు గ్రామ సచివాలయం,మీ సేవ కేంద్రాల్లో కంప్యూటర్ ద్వారా నడుస్తున్న పలు రకాల ప్రభుత్వ సేవలను, వాటి పనితీరును 12 రోజులపాటు తెలుసుకున్నారు. అనంతరం వారందరికీ సర్టిఫికెట్ అందజేశారు. ఉపాధ్యాయులు నరసింహారెడ్డి, కోటిరెడ్డి, ఎలిసా, శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

దోమల నియంత్రణ అందరు బాధ్యత

విశాలాంధ్ర - యద్దనపూడి : దోమల నియంత్రణ అందరి బాధ్యత అని డాక్టర్ పి.శ్రీహర్ష అన్నారు.ప్రపంచ మలేరియా నివారణ మాసోత్సవాల సందర్భంగా ఆయన ఆధ్వర్యంలోయద్దనపూడిలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమ కాటు పెను ముప్పు అని క్రిమిసంహారక దోమతెరలు వాడి దోమల నుండి రక్షణ పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో సి. హెచ్. ఓ టీవీఎస్ ప్రసాద్,ఎస్‌యుఓ శేషగిరి రావు,సూపర్ వైజర్స్ యన్.నాగేశ్వరరావు,శ్రీనివాసరావు, డి.సునంద,రారాజు,కోటేశ్వరరావు,ఎం. ఎల్. హెచ్. పిలు ఏ.ఎన్.ఎం.ఎస్ ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ దోర్నాల మండల అధ్యక్షుడుగా రాజయ్య యాదవ్

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : పెద్ద దోర్నాల మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా మేడ బోయిన రాజయ్య యాదవ్‌ను దోర్నాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు దోర్నాల్లోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మేడ బోయిన రాజయ్య యాదవ్‌కు పూలమాలవేసి, శాలువాలు వేసి గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు రాజయ్య మాట్లాడుతూ ఎర్రగొండపాలెం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బూదల అజిత్ రావుకు, మద్దతుగా నిలిచి, తబవంతు కృషి చేస్తామని తెలిపారు.మండలంలోని కాంగ్రెస్ పార్టీకి తన వంతు కృషి చేస్తారని తెలిపారు. అలాగే మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరిని కలుపుకొని పోయే విధంగా చూస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దద్దాల నామినేషన్ ప్రక్రియను విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు

- గోవర్ధన్ రెడ్డి, దేవకి రాజీవ్

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా దద్దాల నారాయణ యాదవ్ నామినేషన్ ప్రక్రియలో వేలాది మంది పాల్గొని విజయవంతం చేసినందుకు వైసిపి నాయకులు ఎస్విఎస్ గోవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్ దేవకి రాజీవ్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే తిరిగి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రావాలన్నారు. ప్రజలందరూ వైసీపీ ప్రభుత్వానికి మద్దతు పలికి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్‌కు ఓటు వేయాలన్నారు. రాష్ట్ర అభివృద్ధితో పాటు కనిగిరి నియోజకవర్గ అభివృద్ధి జరగాలంటే జగనన్నను గెలిపించాలన్నారు.

'ఉగ్ర' నామినేషన్ జయప్రదం చేసినందుకు కృతజ్ఞతలు

విశాలాంధ్ర-కనిగిరి : తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నామినేషన్ కార్యక్రమానికి వేలాదిమంది కార్యకర్తలు నాయకులు వచ్చి కార్యక్రమా విజయవంతం చేసినందుకు రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రోషన్ సందాని, తెలుగు యువత అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ గురువారం కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలందరూ టీడీపీకి మద్దతు పలికి త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబునాయుడు సీఎంగా, మా గుంట శ్రీనివాస్ రెడ్డిని ఎంపీగా ,ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే సాధ్యమవుతుందన్నారు.

వైసీపీని గద్దెదించేది మహిళలే

- గొట్టిపాటి ఝాన్సీ

విశాలాంధ్ర - అద్దంకి : వైకాపాను గద్దెదించే శక్తి మహిళలదేనని గొట్టిపాటి ఝాన్సీ అన్నారు.పంగులూరు మండలం బైట మంజులూరు గ్రామంలో ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్‌కు మద్దతుగా సతీమణి గొట్టిపాటి ఝాన్సీ గురువారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో మహిళలకు చేకూరే లబ్ధిని వివరిస్తూ మహిళల సమస్యలను తెలుసుకుంటూ మే 13న జరగనున్న ఎన్నికల్లో అద్దంకి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా గొట్టిపాటి రవికుమార్‌ను,బాపట్ల ఎంపీ అభ్యర్థిగా టి.కృష్ణ ప్రసాద్‌ను భారీ మెజారిటీతో గెలిపించి అద్దంకి

నియోజకవర్గ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు అవ్వాలని కోరారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అయిదేళ్ల జగన్ రెడ్డి అరాచక పాలనతో ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేసిన వైకాపాను గద్దెదించే శక్తి మహిళలకే ఉందని,తెలుగుదేశం పార్టీతోనే మహిళలకు న్యాయం జరుగుతుందని,టిడిపి 'మహాశక్తి' పథకాల ద్వారా మహిళల కోసం నాలుగు కార్యక్రమాలు అమలు చేయనుందన్నారు.

ప్రతి మహిళకు నెలకి రూ.1500, ఇంట్లో పిల్లలు ఎంతమంది ఉంటే అంతమందికి సంవత్సరానికి రూ.15000, 'దీపం' పథకం కింద మూడు గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం,ప్రతి ఇంటికి కుళాయి సౌకర్యం కల్పించి సురక్షితమైన మంచినీళ్లు,డ్వాక్రా సంఘాలకు రూ.10 లక్షల వరకు వడ్డీలేని రుణాలు అందజేయడం జరుగుతుందని,మహిళలను మహాశక్తులుగా తీర్చిదిద్దడమే తెలుగుదేశం పార్టీ విధానమని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు టీడీపీ,జనసేన,బిజెపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

'ఏలూరి'కి మద్దతు తెలిపిన వైసీపీ నేతలు

విశాలాంధ్ర - మార్టూరు : రాష్ట్ర చరిత్రలో ఎక్కడా లేని విధంగా పర్చూరు నియోజకవర్గంలో వైసీపీ నేతలు కార్యకర్తలు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు మద్దతు తెలిపి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నారు. గురువారం మార్టూరు,పెద్దగంజాం, ఉప్పుటూరు, గర్నెపూడి,కోనంకి గ్రామాల నుంచి వందలాదిమంది తెలుగుదేశం పార్టీలో చేరారు.వారికి ఎమ్మెల్యే ఏలూరి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.రాష్ట్ర పునర్నిర్మాణం భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీతో కలిసి రావాలని పిలుపునిచ్చారు.అభివృద్ధి తెలుగుదేశం పార్టీ లక్ష్యం అన్నారు. పెద్దగంజాం చెందిన వైసీపీ నాయకులు కార్యకర్తలు పలువురు ఎమ్మెల్యే ఏలూరు సమక్షంలో పార్టీలో చేరారు.వారిలో భీమవరపు సుందరకొండ,ఆముదాలపల్లి శివ,భీమవరపు రాములు,ఆముదాలపల్లి గోపి,భీమవరపు శ్రీను,మాటూరి రామచంద్ర,ఆముదాలపల్లి అంకమ్మరావు, భీమవరపు శ్రీనివాసరావు,ఆముదాలపల్లి మురళి, భీమవరపు కోటయ్య, భీమవరపు వెంకటేష్, నూటక్కి కోటేశ్వరరావులు ఉన్నారు. ఉప్పుటూరుకు చెందిన పలువురు పాలేరు శివ నాగేశ్వరరావు,షేక్ కరిముల్లా,ఉరుమ కుమార వీరభద్రరావు,కొమ్మన బోయిన కోటయ్య,షేక్

ఖాసింబుదేలు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో పార్టీలో చేరారు.మార్టూరు నగరానికి చెందిన పాలపర్తి వెంకటేశ్వర్లు, ఉయ్యాల ఆంజనేయులు,పాలపర్తి రత్తయ్య, పాలపర్తి నాగరాజు, పాలపర్తి కోటేశ్వరరావు,అలపర్తి వీంబ్రహ్మం,ఉయ్యాల నరేంద్ర,పేరం అనిల్‌లు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో పార్టీలో చేరారు.మార్టూరు తూర్పు బజార్‌కు చెందినదగ్గుబాటి సుధాకర్,దగ్గుబాటి సురేష్, మక్కెన రమణ,కోటి శ్రీనివాసరావు,దాసి రక్షణ టిడిపిలో చేరారు. అలాగే కోనంకి పఠాన్ నాగూర్ వలి పార్టీలో చేరారు.గర్నెపూడి గర్నపూడికి చెందిన షేక్ ఖాదర్ వలీ, కాసింబుడే, పఠాన్ నాగూర్ మీరాషా,షేక్ నాగూ ర్ వలి, పటాన్ సుభాని, కొరిటాల ఈశ్వరచంద్ర బజార్‌లకు ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు.

టీడీపీ హయాంలోనే రాష్ట్ర అభివృద్ధి

- కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఏలూరి

విశాలాంధ్ర - మార్టూరు : తెలుగుదేశం హయాంలోనే రాష్ట్ర అభివృద్ధి జరిగిందనితెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు ఎమ్మెల్యే కూటమి అభ్యర్థి ఏలూరి సాంబశివరావు అన్నారు.మండల కేంద్రమైన మార్టూరు రాంనగర్ నేతాజీ నగర్ నందు ఎమ్మెల్యే ఏలూరి విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.యువతకు ఉద్యోగాలు లేక,ఉద్యోగులకు జీతాలు లేక,రైతులకు సాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ఐదేళ్లలో గాయపడిన వ్యక్తికి సైతం సీఎంఆర్ఎఫ్ పథకం కింద ఒక రూపాయి కూడా ఈ ప్రభుత్వం అందించలేదన్నారు. 2024 టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎంఆర్ఎఫ్ కింద 10 లక్షలు అందజేస్తుందన్నారు.అంతేకాకుండా ఎస్సీ,ఎస్టీ బీసీలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉత్సవ విగ్రహాలుగా మార్చిందన్నారు.ముందుచూపు అనుభవం లేకపోవడం వల్ల రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.చంద్రబాబు తోనే రాష్ట్ర సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం తథ్యం అన్నారు.పిల్లల భవిష్యత్తు కోసం రాష్ట్ర భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందన్నారు.మెరుగైన పాలనకు టీడీపీ,జనసేన,బిజెపి కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు.రాష్ట్రంలో రైతుల పరిస్థితి దారుణంగా ఉందని వైసీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. కనీసం ప్రాజెక్టుల గేట్లకు గ్రీజు పెట్టలేని దుస్థితి వైసిపి ప్రభుత్వానిదన్నారు. రైతుల సుభిక్షంగా ఉండాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలన్నారు తొండపు ఆదినారాయణ షేక్ అబ్దుల్ రజాక్, షేక్ ఫరూక్ కమ్మ శివ నాగేశ్వరరావు గొట్టిపాటి వెంకట్రావు మందపాటి అంజయ్య,కామినేని జనార్దన్,తదితర నాయకులు కార్యకర్తలు ఏలూరి అభిమానులు పాల్గొన్నారు.

విత్తనాలు, ఎరువులు

విక్రయదారులుకు బిల్లు తప్పనిసరి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : విత్తనాలు, ఎరువులు కొన్న ప్రతి రైతుకు డీలర్స్ తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్. శ్రీనివాస్ అన్నారు. గురువారం యర్రగొండపాలెం సబ్ డివిజన్ పరిధిలోని యర్రగొండపాలెం, త్రిపురాంతకం, పుల్లల చెరువు, దోర్నాల మండలాల విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల డీలర్స్‌కి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. శ్రీనివాసరావు మాట్లాడుతుతూ విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల వ్యాపారం చేయు వారు తప్పనిసరిగా లైసెన్స్ పొంది ఉన్న వారు మాత్రమే వ్యాపారం చేయాలన్నారు. రిజిస్ట్రర్లు, బిల్లు బుక్స్ ఉండాలి, రైతులకు తప్పనిసరిగా ఇవ్వాలి, అలాగే అనుమతి ఉన్న కంపెనీ వద్ద విత్తనాలను కొనుగోలు చేసి రైతులకు అమ్మకాలు చేయాలనీ చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయ వ్యవసాయ అధికారి, బి. శ్రీనివాసరావు నాయక్, ఏడీఏ కె. నీరజ, యర్రగొండపాలెం, పుల్లలచెరువు, దోర్నాల మండాల వ్యవసాయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

దద్దాల ర్యాలీకి వైసీపీ శ్రేణులు

విశాలాంధ్ర-వెలిగండ్ల : వైయస్సార్ పార్టీ కనిగిరి నియోజకవర్గ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ తలపెట్టిన ర్యాలీకి వైఎస్ఆర్సిపి ప్రకాశం జిల్లా జడ్పిటిసి సంఘం అధ్యక్షులు వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి తో కలిసి వెలిగండ్ల నాయకులు కార్యకర్తలు ప్రజలు అభిమానులు భారీ స్థాయిలో బయలుదేరారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాజీ జెడ్పిటిసి రమన తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ తాతపూడి మేరీ పుష్ప,నాగూర్ యాదవ్, సింగిల్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు సచివాలయ కన్వీనర్ పోల్లా సుబ్రమణ్యం, సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, జాలపాలెం సర్పంచ్ శ్యామల కృష్ణారెడ్డి, గుడిపాటి పల్లి సర్పంచ్ దంపతులు కటికల రిబ్కా, వెంకటరత్నం,ఎస్సీ సెల్ అధ్యక్షులు గోన జేమ్స్, దాదా సోమయ్య, పొణ్యం మురళి, మండలంలోని ప్రతి పంచాయతీ నుండి భారీగా వైసిపి కార్యకర్తలు నాయకులు ర్యాలీకి బయలుదేరి వెళ్లారు.

కెప్టెన్ ఏమ్.ఏ అయ్యప్పను కలిసిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర - బాపట్ల : సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కమీషన్ నిబంధనలకు అనుగుణంగా బాపట్ల పార్లమెంటరీ నియోజక వర్గానికి పోలీసు పరిశీలకులుగా నియమితులైన కెప్టెన్ ఏమ్.ఏ అయ్యప్ప గురువారం బాపట్ల జిల్లా పోలీస్ క్యాంప్ కార్యాలయానికి విచ్చేశారు.వారికి జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు.సార్వత్రిక ఎన్నికలలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా ఎన్నికలు నిర్వహించుటకు జిల్లా పోలీస్ శాఖ తీసుకుంటున్న ముందస్తు చర్యలు,పోలింగ్ స్టేషన్‌ల వద్ద కల్పి స్తున్న భద్రతాపరమైన ఏర్పాట్లపై,అక్రమ మద్యం,నగదు ఇతర వస్తువుల అక్రమ రవాణాను కట్టడి చేయడానికి తీసుకుంటున్న చర్యల గురించి, బాపట్ల జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తీరుపై చర్చించారు. పరిశీలకులను కలిసిన వారిలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్‌లు ఉన్నారు.

కోలాహలంగా అశోక్ బాబు నామినేషన్

విశాలాంధ్ర - వేమూరు : వేమూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థిగా వరికూటి అశోక్‌బాబు గురువారం నామినేషన్ దాఖలు చేశారు.వేమూరు నియోజకవర్గం కొల్లూరు మండలం చిలుమూరులోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి కొల్లూరు గాంధీనగర్ ఎస్టీ కాలనీ నుండి పార్టీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీగా వేమూరు తహసీల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేశారు.నామినేషన్ అనంతరం వరికూటి అశోక్ బాబు మీడియాతో మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో వైఎస్సార్‌సీపీ వేమూరు అసెంబ్లీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో పోటీకి దిగుతున్నానన్నారు.పార్టీ శ్రేణులు ఉత్సాహంతో కార్యక్రమానికి తరలిరావడం జరిగిందన్నారు. వేమూరు నియోజకవర్గం ప్రజలు విజ్ఞతతో ఆలోచన చేసి రాష్ట్రానికి తిరిగి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసేందుకు సహకరించాలన్నారు.ఆయనతో పాటు వేమూరు ఎంపీపీ యల్లమాటి మోహన్,పార్టీ సీనియర్ నాయకులు వరికూటి అమృతపాణి,వంగవీటి నరేంద్ర, కోగంటి లవకుమార్,బొల్లిముంత ఏడుకొండలు,గాజుల మోహన్,కారుమూరి వెంకటరెడ్డి,తదితరులు ఉన్నారు.

వేమూరు నియోజకవర్గం నుంచి 14 మంది అభ్యర్థులు

విశాలాంధ్ర - వేమూరు : నామినేషన్ల పర్వం ముగిసేనాటికి వేమూరు నియోజకవర్గంలో నుండి 14 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వసంత రాయుడు తెలియజేశారు.గురువారం నామినేషన్లు చివరి రోజు 9 నామినేషన్లు దాఖలయ్యాన్నారు.కట్టె పోగు విజయకుమార్ పిరమిడ్ పార్టీ,వరికుటి అశోక్ బాబు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ,తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా నక్కా ఆనందబాబు,గౌతమ్ వరికుటి ఇండిపెండెంట్ అభ్యర్థిగా,దూరు భాగ్యరాజ్ జై భారత్ పార్టీ అభ్యర్థిగా,బూరగ సుబ్బారావు కాంగ్రెస్ పార్టీ,ఎల్లమాటి శ్యాం ప్రసాద్ జై భీమ్ పార్టీ,చేబ్రోలు బోడియ్య ఇండిపెండెంట్ అభ్యర్థిగా,తమనం భూషణం సమాజవాది పార్టీ అభ్యర్థిగా,గద్దె విజయలక్ష్మి ఇండిపెండెంట్ అభ్యర్థిగా,నాయుడు నిఖిల్ కృష్ణ ఇండిపెండెంట్ అభ్యర్థిగా,గొరికపూడి స్టీవెన్ బిఎస్‌పి అభ్యర్థిగా,శరత్ బాబు కనపర్తి ఇండిపెండెంట్ అభ్యర్థిగా, రవీంద్రబాబు జడ జాతీయ జనసేన పార్టీ అభ్యర్థిగా, పాముల విజయ్ కుమారి లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడం జరిగిందన్నారు.తెలుగుదేశం పార్టీ అభ్యర్థి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు డమ్మీ సీట్లను అదనంగా వేయడం జరిగిందని వివరించారు.శుక్రవారం నుంచి నామినేషన్ పరిశీలించటం జరుగుతుందని ఎన్నికల అధికారి వసంతరాయుడు తెలియజేశారు.

ముస్లిం రిజర్వేషన్ ఎత్తేస్తారంటూ వైసీపీ తప్పుడు ప్రచారం

- అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

విశాలాంధ్ర - అద్దంకి : ముస్లిం రిజర్వేషన్ ఎత్తేస్తారంటూ వైసీపీ తప్పుడు ప్రచారానికి తెర లేపిందని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు.గురువారం అద్దంకి నగర పంచాయితీ పరిధిలోని 19వ వార్డులో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవి కుమార్ ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ఎమ్మెల్యేగా తనను ఎంపీగా టీ.కృష్ణ ప్రసాద్‌ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా పలువురు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని పారిశుధ్ధ పనులు కూడా అంతంత మాత్రంగానే ఉన్నాయని,తాగునీటి సమస్య అధికంగా ఉందని గొట్టిపాటి దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా అధికారంలోకి రాగానే మొదటి ప్రాధాన్యతగా పట్టణ ప్రజల తాగునీటి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.జగన్ రెడ్డి రాజకీయాలకు అర్థాలే మార్చేశాడు. నమ్మి ఓట్లేసిన దళితులు, మైనార్టీలను నట్టేట ముంచిన ఘనుడు జగన్ రెడ్డి అని ధ్వజమెత్తారు. అంగన్వాడీ,మున్సిపల్ కార్మికులు చివరికి తను నియమించిన వాలంటీర్లు కూడా రోడ్డెక్కారు. ఎన్నికల సంగ్రామంలో వైసీపీ బాగా వెనుకబడిపోయింది,ఓటమి తప్పదని గ్రహించి,ముస్లింలను మభ్యపెట్టడానికి,భయపెట్టడానికి నానా ప్రయత్నాలు చేస్తోందన్నారు. టీడీపీ, బీజేపీతో పొత్తు పెట్టుకోవడంతో క్రిస్టియన్లకు,ముస్లింలకు నష్టం జరుగబోతోందని దుష్ప్రచారం చేస్తున్నారని,రాష్ట్రంలోని మైనార్టీలను బెదిరించి,మభ్యపెట్టి వారి ఓట్లను కొల్లగొట్టడానికి వైసీపీ ప్రయత్నిస్తోందని విజ్ఞులైన ముస్లిం,క్రిస్టియన్ సోదరులు వాస్తవాలను గ్రహించాలని కోరారు. రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వస్తే ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ ఎత్తేస్తారంటూ వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని,వీటిని ముస్లింలు అసలు నమ్మవద్దని పేర్కొన్నారు.

ఓడిపోతు న్నామనే భయంతోనే వైసీపీ అసత్య ప్రచారాలకు తెరలేపి ముస్లింలను రెచ్చగొట్టాలని చూస్తోందని ధ్వజ మెత్తారు.టీడీపీ బీజేపీతో మొదటిసారి పొత్తు పెట్టుకోలేదు, గతంలో పలు సార్లు పొత్తులో ఉన్నా ముస్లింలకు ఎలాంటి నష్టం జరగలేదు. బీజేపీని విమర్శించే ధైర్యం,సాహసం జగన్ రెడ్డికి ఉన్నాయా, ముస్లింలపైన అనేక దాడులు,దౌర్జన్యాలు,మానభంగాలు, ఆస్తి నష్టాలు చేసిన వైసీపీకి ముస్లింల ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు.ఎమ్మెల్యే, సీఐ,హెడ్ కానిస్టేబుల్ వేధింపులు తాళలేక నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకోవడం వాస్తవం కాదా,ముస్లింలకు ఇచ్చే నాలుగు శాతం రిజర్వేషన్ ఎత్తేస్తారని అబద్ధపు ప్రచారం చేయించడం మానుకోవాలని హితవు పలికారు.

గ్రామాల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

- వేగేశన నరేంద్ర వర్మ

విశాలాంధ్ర - బాపట్ల : గ్రామాల అభివృద్ధి చెందాలంటే సైకిల్ రావాలని నియోజకవర్గ టీడీపి,జనసేన,బీజేపీ ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు.గురువారం ఖాజీపాలెం, పోతన కట్టవారిపాలెం,చెర్లోపాలెం,ఏటి కట్ట గ్రామాల్లో విస్తృత ప్రచారం చేశారు. పల్లె,పల్లెనా ప్రజలు వేగేశన నరేంద్ర వర్మ రాజుకి బ్రహ్మరథం పట్టారు.స్థానిక సమస్యలపై ఆయన మాట్లాడుతూ సాగు నీరు,తాగునీరు,వీధిలైట్లు, పంట కాలువల నిర్వహన మురుగు కాలువల ప్రక్షాళన,మొదలగు సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా పని చేస్తానన్నారు.గ్రామాల అభివృద్ధి చెందాలంటే సైకిల్ గుర్తుకి ఓటేసి టీడీపి,బీజేపీ,జనసేన,పార్టీలు బలపరిచిన నరేంద్ర వర్మ రాజు అనే నన్ను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ పథకాలను కుల,మతాలకతీతంగా,అన్ని వర్గాలకు సంక్షేమం, పథకాలను అందించాలనే ధ్యేయంతో సూపర్ సిక్స్ పథకాలను రూపొందించారని,సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పథకాలను అమలు చేసి ప్రజల జీవితాల్లో కొత్తవెలుగులు నింపుతామని వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రజలకు హామీ ఇచ్చారు.చంద్రన్న సూపర్ సిక్స్ పథకాలే కాకుండా ఈ ప్రాంతం బిడ్డగా లోకల్ మేనిఫెస్టోను సిద్ధం చేసి అద్వాన్నంగా ఉన్న రోడ్ల నిర్మాణం,డ్రైనేజీ వ్యవస్థ ప్రక్షాళన,మొదలగు అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని వేగేశన ప్రజలకు భరోసా ఇచ్చారు.అలాగే బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ టీడీపి,జనసేన,బీజేపీ కూటమి పార్టీలు బలపరిచిన ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్‌ని సైకిల్ గుర్తుపై ఓటేసి ఎంపీగా గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపి,బీజేపీ, జనసేన నాయకులు,బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త నామన శివన్నారాయణతో పాటు కార్యకర్తలు,సంకీర్ణ పార్టీల అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎంపీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా నాగరాజు నామినేషన్

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల పార్లమెంట్ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా ఏపీ మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుస్సా నాగరాజు గురువారం బాపట్ల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేశారు.అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటి వరకు ఎంపీలుగా ఎన్నికైన వారు వారి స్వలాభాలు చూసుకొని పార్లమెంటు పరిధిలో అభివృద్ధి చేయకుండా ధనార్జన ధ్యేయంగా పనిచేశారన్నారు.స్థానికేతర్లకు ప్రధాన పార్టీలు టికెట్ కేటాయించడం వల్ల స్థానికంగా సమస్యలు ప్రధాన పార్టీలు టికెట్ కేటాయించడం వల్ల స్థానికంగా సమస్యలను విస్మరిస్తున్నారన్నారు. బాపట్ల అభివృద్ధి కోరుకునే ప్రజలు తమ అమూల్యమైన ఓటును వేసి తనను గెలిపించాలని కోరారు.

రాష్ట్రంలో కూటమిదే అధికారం: ఏలూరి

విశాలాంధ్ర - యద్దనపూడి : రాష్ట్రంలో తెలుగుదేశం,జనసేన,బిజెపి కుటమిదే అధికారం అని టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు.మండలపరిధిలోని అనంతవరం,సురవరపుపల్లెలో ఎమ్మెల్యే ఏలూరి విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం మళ్లీ గాడిలో పడాలంటే మళ్లీ బాబు సీఎం కావాలన్నారు.చంద్రబాబుతోనే రాష్ట్రం మళ్ళీ ప్రగతి బాట పడుతుందని ఏలూరి పేర్కొన్నారు.రాష్ట్ర భవిష్యత్తు పిల్లల భవిష్యత్తు కోసం చంద్రబాబు సీఎం కావడం అవశ్యం అన్నారు.

ఇంటింటా ప్రచారం : ఎమ్మెల్యే ఏలూరికి

అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మహిళలు పెద్ద ఎత్తున స్వాగతం పలుకుతూ హారతులు ఇస్తూ వీర తిలకం దిద్దారు.రాష్ట్రంలో వైసీపీ పాలనలో జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలకు తెలిపారు.అనంతవరం,సురవరపల్లిలో ఎమ్మెల్యే వెంట ప్రజలు కదం తొక్కారు.అనంతరం కటారివారిపాలెం గ్రామానికి చెందిన వెంకటేశ్వరలు కుమారుడు వివాహ మహోత్సవానికి హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నల్లపునేని రంగయ్య చౌదరి,కనపర్తి నాగేశ్వరరావు,గుదే తారక రామారావు,రాయపాటి సీతయ్య, కర్లపూడి నారాయణస్వామి,కొరటాల వంశీకృష్ణ, కోయ సతీష్, దొడ్డ అప్పారావు,సింగ్ చంద్రశేఖర్, దొడ్డ మహేష్ శ్రీనివాస్, వంకాయలు పట్టు సుబ్బారావు, ఈరవనేని వాసు,గనిపి శెట్టి అయ్యప్ప,సూరిశెట్టి శ్రీనివాసరావు,షేక్ బాజీ కొండల రాయుడు, సతీష్,నిమ్మల సాంబశివరావు, పెరవల్లి వెంకట్రావు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.